అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 03 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

ప్రాణమున్నంత వరకు పుట్టపర్తి ప్రజలకు సేవ చేస్తా

- ఎక్కడా ప్రోటోకాల్ తప్పింది లేదు - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

పుట్టపర్తినియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్‌గా ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం నా బాధ్యత అని నా ఒంట్లో ప్రాణమున్నంత వరకు పుట్టపర్తినియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ, కొన్ని మీడియాల్లో ఎమ్మెల్యే సింధూర రెడ్డి డమ్మీ అని పల్లె రఘునాథ్ రెడ్డి హాల్‌చల్ అంటూ పేర్కొనడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. సింధూర రెడ్డిరాజకీయాలకు కొత్తకావడంతో ఆమెకు అన్ని విషయాలు చెప్పడం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. సింధూర రెడ్డి తన కోడలే అయిన ఎమ్మెల్యే పదవికి ఎవరైనా గౌరవించాల్సిందేనని, నేను అన్ని పదవులు అనుభవించానని, తాము ఇంట్లో కూర్చున్న జరిగిపోతుందని,

మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

అయినా ప్రజా సేవ చేయాలన్న ఉద్దేశంతోనే నియోజకవర్గంలో ఎక్కడ ఎవరికి కష్టం వచ్చినా తాను ముందుంటూ బాధితులను ఆదుకుంటున్నానన్నారు. అది నా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. సింధూర రెడ్డి ఉన్నత విద్య అభ్యశించిన విద్యావంతురాలని, ఆమె రాజకీయాల్లో రాణించడానికి నేను సహకారం అందిస్తున్నానే తప్ప ఎక్కడా ప్రోటోకాల్ విస్మరించలేదన్నారు. పార్టీ ఎవరికైనా సుప్రీం అని, పార్టీ ఆదేశాల మేరకు నేను ఎప్పుడు పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటానన్నారు. కొన్ని మీడియాలు అవాకులు, చవాకులు మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పని చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డి అధికారికకార్యక్రమాల్లో పాల్గొంటారని, ఆ కార్యక్రమాలకు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, మీడియా పోలీసు అధికారులు ఎవరైనా పాల్గొనే హక్కు, స్వేచ్ఛ ఉంటుందన్నారు. మాజీప్రజాప్రతినిధులు పాల్గొనకూడదని చెప్పే హక్కు ఎవరికీ లేదని, ఇలా దుష్ప్రచారం చేసి పల్లె కుటుంబంపై బురదచల్లే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఇలాంటి వాటిని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

వైఎస్ఆర్ ప్రజల మదిలో చెరగని ముద్ర

- సంక్షేమ పథకాలకు ఆద్యుడు వైఎస్ఆర్ - జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి

ర్యాలీగా వస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు , వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ప్రజల మదిలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేశారని, జిల్లా వైఎస్ఆర్‌సిపి నేత ఆలూరు సాంబశివారెడ్డి నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి నేత ఎం.వీరాంజినేయులు పేర్కొన్నారు. సోమవారం దివంగత నేత వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహానికి ఆలూరు సాంబశివారెడ్డి, వీరాంజినేయులు పార్టీ శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక నాయకుడు వైఎస్ఆర్ అని ఆయన చనిపోయి 15 సంవత్సరాలు అవుతున్నా ఆయన అమలు చేసిన ఫీజు రీయెంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ ఇలా అనేక పథకాలు ఇప్పటికీ ప్రజల గుండెల్లో నిలిచాయని, తండ్రి బాటలోనే నడుస్తూ గత ఐదు సంవత్సరాలలో రెండు అడుగులు ముందుకు వేస్తూ సంక్షేమ పథకాల విషయంలో కావచ్చు, ఫీజు రీయెంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలలో విప్లవాత్మక మార్పునకు వైఎస్ఆర్‌సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో టిడిపి అధికారంలోకి వచ్చి కొన్ని నెలలు అవుతున్నా వాటిని నెరవేర్చకుండా వాటిని మభ్య పెడుతున్నారని, అమలు కాని పథకాలతో టిడిపి పాలన సాగుతోందన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు అమలు కాని సూపర్ సిక్స్ పథకాలు చూస్తుంటే భయం వేస్తోందని అనడం విడ్డూరంగా ఉందని, హామీలు ఇచ్చే ముందు తెలియదా అని ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని ఐదు సంవత్సరాల కాలంలోనే నెరవేర్చారని ప్రజల గుండెల్లో ఇప్పటికీ దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిని, ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డిని పెట్టుకున్నారంటే వారు చేసిన మేలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకులు శ్రీరామిరెడ్డి, మిద్దెకుళ్లాయప్ప, ఎన్‌వి.నారాయణ, బండి లలితా కళ్యాణి, నరసయ్య, శ్రీనివాసులు నాయక్, బండి శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, వెంకటరాముడు, వెంకటరమణ, వరికూటి కాటమయ్య, గురుమూర్తి రెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

కేటాయించిన లక్ష్యాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంకింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్నియుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ఐ హాల్‌లో ఉపాధిహామీ పనులపై జిల్లాలోని డ్వామాపిడి, ఏపిడిలు, ఏపిఓలు, ఎంపిడిఓలు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి ఈ నెల 17వ తేది నాటికి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా జిల్లాకు సంబంధించి వంద రోజులకు ఉపాధిహామీ పథకం కింద లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందని, కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో కూలీలకు పనులను కల్పించడంలో భాగంగా 18 లక్షల పని దినాలు పూర్తి చేయాలని లక్ష్యం కేటాయించగా, ఇప్పటి వరకు 16.5 లక్షలు పూర్తిచేయడం జరిగిందని, గడువులోపు 1.5 లక్షల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 3వేల కుటుంబాలకి వంద రోజుల పనులు కల్పించాలని లక్ష్యం కేటాయించగా దానినిపూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి వారం 150 పూర్తి చేయాలని కొండల్లో కందకాలు తవ్వడం

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

చేపట్టాలని, పశువుల పాకలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చయోలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జడ్పి సీఈఓ ఓబులమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి :

అనంతకుముందు అనంతపురం క లెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌నుంచి సెంట్రల్ యూనివర్సిటీలో అభివృద్ధి పనులపై టూరిజం, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్ యూనివర్సిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, కాంపౌండ్‌వాల్ నిర్మాణం పెండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

టూరిజం శాఖపై సమీక్ష :

ఈ సందర్భంగా టూరిజం శాఖ సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో వివిధ సర్క్యూట్‌లు, బోస్‌లు ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకోవడమైందని, ఇందుకు ప్రధానంగా డిస్ట్రిక్ట్ టూరిజం కౌన్సిల్ (డిటిసి)ను కలెక్టర్ అధ్యక్షతన, టూరిజం, రాష్ట్ర పురావస్తు అండ్ ప్రదర్శన శాలల శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ జిల్లా అధికారులను మెంటర్లుగా ఏర్పాటు చేయుటకునిర్ణయించడమైందన్నారు. త్వరలోనే జిల్లాకు సంబంధించిన ఒక కాఫీ టేబుల్ బుక్కును అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వైస్ ఛాన్స్‌లర్ సెంట్రల్ యూనివర్సిటీ ఎస్ఏ కోరి, తదితరులు హాజరుకాగా, సమావేశంలో టూరిజం ఆర్డి వెంకటేశ్వర్లు, ఆర్కియాలజీ ఏడి రజిత, హెచ్ఎల్‌సి ఎస్ఈ రాజశేఖర్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, ఏపిఎస్ఎంఐడిసి ఈఈ రమణారెడ్డి, కలెక్టరేట్ ఏఓ మారుతి, పంచాయితీ రాజ్ శాఖ ఎస్ఈ కెవికెవి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 132 పిటీషన్లు

ప్రజల సమస్యలను వింటున్న ఎస్పీ పి.జగదీష్ , ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రజలు

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ స్టిం)కు ప్రజల నుంచి 132 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వ రితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమ ం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ పిటీషనర్లతో ముఖా ముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యను విని అక్కడి కక్కడే సంబం ధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదుపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్య, భర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివా¬లు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ స్పీతో పాటు అదనపు ఎస్పీ డివి.రమణమూర్తి ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు.

జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే పనులపై విజన్ డాక్యుమెంట్ రూపొందించాలి

- ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి - జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్, అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే పనులనువిజన్ డాక్యుమెంట్ రూపొందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని ప్రజల నుండి 243 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పింఛన్, టిడ్కో గృహాలు, ఇళ్ళ స్థలాలు, భూ వివరాలు ఆన్‌లైన్ నమోదు, ఆక్రమణల తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం

జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

సర్టిఫికెట్ల మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి 243 అర్జీలను ప్రజలు సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార క్రమాన్నినిర్వహిస్తున్నదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులనూదేశించారు. ఇనుక, ఉద్యానవన, గిరిజనాభివృద్ధి తదితర సంక్షేమ శాఖలకు దిశానిర్దేశం చేశారు. విజన్ డాక్యుమెంట్లు రూపొందించే టప్పుడు శాఖల మధ్య సమన్వయం ఉండాలని, గడువులోగా ఉపయుక్తమైన ప్రణాళికలు పంపాలని ఆదేశించారు.

జాబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీసత్యసాయి జిల్లాలో నియోజకవర్గాల వారీగా జాబ్ క్యాలెండర్‌లను జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ సోమవారం ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం 09:00 గంటలకు ధర్మవరం ప్రభుత పాలిటెక్నిక్ కళాశాలలో పెనుకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని మిగతా 2 లో...

నిర్ణీత సమయంలోగా ఫిర్యాదులు పరిష్కరించండి

- జిల్లా ఎస్పి వి.రత్న

ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న, క్యాంటీన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుండి ఎంతో వ్యయప్రయాసాలకోర్చి తమ సమస్య పరిష్కరించబడుతుందన్న నమ్మకంతో ప్రజలు ఫిర్యాదులు అందిస్తుంటారని, అలాంటి ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుండి నేరుగా ఎస్పి మాట్లాడి 63 ఫిర్యాదులను స్వీరించారు. వెంటనే సంబంధిత అధికారులతో ప్రజల సమస్యలపై చర్చించి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు ఆవుల శ్రీనివాసరావు, జడ్ విజయ్‌కుమార్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిసి రాఘవేంద్ర, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, సిబ్బంది, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా

శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్న పోలీస్ కుటుంబాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు అసోసియేషన్ సభ్యులతో ఎస్పి సమావేశం నిర్వహజంచారు. పోలీసు కుటుంబాలలో చదువుతున్న విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మెరిట్‌స్కాలర్‌షిప్‌లు, వైద్యం, సిబ్బందికిఇంటి స్థలాలు, జిల్లాలో పోలీస్‌శాఖకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టాలని ఎస్పి దృష్టికి అసోసియేషన్‌సభ్యులు తీసుకెళ్ళారు. వీటన్నింటినీ పరిశీలించి తనవంతుగా సహకారం అందిస్తానని ఎస్పి హామీ ఇచ్చారు. ఎస్పి కలసిన వరాఇలో జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, సూర్యకుమార్, హరినాథ్, దాదాపీర్, షౌకత్ అలీలు ఉన్నారు.

పోలీస్ క్యాంటీన్ తనిఖీ

జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పోలీస్ క్యాంటీన్‌ను జిల్లా ఎస్పి వి.రత్న సోమవారం తనిఖీ చేశారు. పోలీస్‌సిబ్బందితో పాటు వివిధ సమస్యలపై వచ్చే జిల్లా కార్యాలయానికి ప్రజల కొరకు జిల్లాపోలీస్ కార్యాలయం నందు భోజనక్యాంటీన్ ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం అల్పాహారం, భోజనాన్ని అందిస్తుంటారు. అయితే అందులో ఏఏ పదార్థాలు వండుతున్నారు? అల్పాహారం, భోజనంలో నాణ్యతా ప్రమాణాలు తదితర విషయాలను క్యాంటీన్‌నిర్వహకులతో అడిగి తెలుసుకున్నారు. రుచి,నాణ్యత విషయంలో ఎలాంటి రాజీపడకుండా ఆహారం అందించాలని ఎస్పి నిర్వాహకులకు సూచించారు.

జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు క్రమం తప్పకుండా చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ , కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎస్‌డిసి శిరీష, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 384 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ, రెవెన్యూ సమస్యలపై సంబంధిత ఆర్డీఒ, తహశీల్దార్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఫోన్ ద్వారా మాట్లాడుతూ లబ్దిదారుల సమస్యలపై స్పందించి చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. ఇందులో వచ్చిన సమస్యలను పద్దతిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిన వాటిలో పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ మిగతా 2 లో...

02ATP27_02ATP27.qxd 02-09-2024 PM 10:49 Page 1

ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కంబదూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

జనసేన అధినేత ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కంబదూరు మండల కేంద్రంలో సోమవారం జనసేన మండల కన్వీనర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ దేవరాయల కూడలిలో జనసేన నాయకులు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన చిత్రపటాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. ప్రధానంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం 2 వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లి నారాయణస్వామి, నేతి బీమరాయుడు, గండికోట జగదీష్, గాజుల అనిల్, వడ్డె శ్రీనివాసులు, గాజుల రాము, నరసింహులు, నేతి మహేష్, యశ్వంత్, మ ణికంఠ, నరసింహమూర్తి, మహేష్, విజయసింహా, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

కంబదూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని వైఎస్ ఆర్‌కూడలిలో ఉన్న వైఎస్ ఆర్ ప్రతిరూప స్థూపానికి 15 వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం పూల మాల వేసి ఘన నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుద్దెళ్ల నాగరాజు, ఎంపిపి తిమ్మరాజమ్మ గోవింద్, సివిల్ సప్లై రాష్ట్ర మాజీ డైరెక్టర్ ములకనూరు తిమ్మరాయుడు, కంబదూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచు ఎరుకుల పద్మావతమ్మ, తిమ్మప్ప, వైఎస్ఆర్ సీనియర్ నాయకులు నీలి శంకరప్ప, రాళ్ల అనంతపురం భృమేష్, కన్వినర్ జక్కిరెడ్డిపల్లి బాలరాజు యాదవ్, మీసేవ కుమార్, కదిరిదేవరపల్లి గొల్ల హనుమంతరాయుడు, మల్లేస్, గోపి, రవి త దితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి 14 మందికి గాయాలు

కంబదూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రమాదంలోని దృశ్యాలు

మండల పరిధిలోని మేళ్లకుంట కుర్లపల్లి గ్రామాల రోడ్డు సమీపంలో సోమవారం ఆటో బొలెరో వాహనాలు ఢీ కొనడంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అన్న పూర్ణమ్మ అనే మహిళ మృతి చెందగా, ఆటోలో ప్రయాణిస్తున్న మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

పొష్టికాహార మాసోత్సవాల పోస్టర్‌లను విడుదల చేసిన తహశీల్దార్

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త,



పొష్టికాహార పోస్టర్‌లను విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ సుమతి,ఎంపిడీఓ దాసానాయక్‌లతో ఐసిడీయస్ సూపర్‌వైజర్‌లు కాసీంబి,రామాంజినమ్మ పొష్టికాహార మాసోత్సవాల పోస్టర్‌లను విడుదల చేశారు.సెప్టెంబర్ 01నుండి 30 తేదీవరకు అంగన్‌వాడి కేంద్రాలలో పైష్టికాహార మాసోత్సవాల జరుపుకోవాలని దానికి సంభందించిన సెడ్యుల్ విడుదల చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ బాలచంద్ర,అగ్రాకల్చర్ ఏఓ సరిత,ఏపియం నీలామణి,ఆర్ఐ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

నబ్రహ్మసముద్రం సెప్టెంబర్ 02 ప్రభాతవార్త,

కేక్‌కట్‌చేస్తున్న నాయకులు

మండలోని కోండాపురం పంచాయితీలో సర్పంచ్ మల్లేల వనితమల్లికార్జున అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌గాని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.జనసేనా అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్‌కటాచేసి సంభరాలు జరుపుకొన్నారు.ఈ కార్యక్ర మంలో పలువురు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

15వ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పూలమాలలు వేస్తున్న మండల నాయకులు

మండల కేంద్రంలో వైఎస్ఆర్ సిపి మండల నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ 15వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. బస్టాండ్ ఆవరణంలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మండలకన్వీనర్ మచ్చన్న, జడ్పిటిసి త్రిలోక్‌నాథ్‌రెడ్డి, సర్పంచు గాంగేనాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌సిపి నేతలు మాట్లాడుతూ.. రాయలసీమకు కృష్ణ జలాలను తెచ్చిన ఘనత రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని, విద్యార్థులకు ఫీజు రీయెంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో పథకాలను తెచ్చారన్నారు. ఆయన ఆశయాలను మా నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శివలింగప్ప, శ్రీనివాసులు, రామాంజినేయులు, తిమ్మారెడ్డి, కరుణాకర్, హనుమంతరెడ్డి, తిప్పేస్వామినాయక్, పూల ప్రసాద్, రాము, నరసింహారెడ్డి, ఎంపిటిసి ప్రసాద్, రమణేపల్లి సర్పంచు రమేష్, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, అంకంపల్లి సర్పంచు రుద్రానంద, గంగవరం సర్పంచు రామాంజినేయులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు...

డి. హీరేహాళ్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

దివంగత ముఖ్య మంత్రి వైయస్ ఆర్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి, సర్పంచ్ లక్ష్మీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం వైయస్ఆర్‌వర్ధంతిని పురస్కరించుకొని డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని వైయస్ఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సీనియర్ నాయకుడు సింగాడి జగీష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ 15వ వర్ధంతిని పూర్తి చేసుకున్నప్పటికి నేటికి ప్రజలగుండెల్లో ఆయన జ్ఞాపకాలు చెదరి ముద్రవేశాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన పాలనలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు, అన్నదాతలు సుభిక్షంగా ఉండేవారని వారు ఇప్పటికి ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారని అలాంటి పాలన అందించే నాయకులు ఆంధ్ర రాష్ట్రానికి ఎంతో అవసరమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, ఎంపిటిసి సుజీ మహేష్, నాయకులు సందీప్‌గౌడ, తొండే వెంకటేశఉలు, విజయగౌడు, ధర్మానగౌడు, పులకుర్తి చంద్ర, సింగాడి మంజునాథ, సురేష్‌యాదవ్, ఎర్రిస్వామి, ముక్కన్న, బొమ్మన్న, సోమన్న, బసప్ప, మల్లికేతి మల్లికార్జున, నల్లబండ్ల వవడప్ప, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్‌లో పోషణ మహా కార్యక్రమం

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగరత్న

మండల కేంద్రంలోని కస్తూరిబా స్కూల్‌లో పోషణ మహా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న హాజరై ప్రసంగించారు. కిశోర బాలికలకు రక్తహీనత గురించి తెలియజేశారు. అలాగే హెచ్‌బి పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత గురించి వారికి తెలియజేసి వారికి ఆహారం గురించి చెప్పారు. తినే ఆహారంలో పోషకాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్.శిల్ప, ఎఎన్ఎం వై.గిరిజ, రేఖా, కె.జ్యోతికల, రూప, రజిని, బాగ్యతిబాయి, ప్రమీల, ఝాన్సీరాణి, హరీఫా బేగం, బానుమతి, జయ మరియు కిషోర బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

బెలుగుప్ప, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

సచివాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ మండల అధ్యక్షులు కాశెంశెట్టి సుధీర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బెలుగుప్ప, అంకంపల్లి, రామసాగ్రం సచివాయాలలో ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కావడం వల్ల మొదటిసారి కేక్ కట్ చేసి సచివాలయ సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మధు, రుద్రనాయక్, మండల జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత.... నిందితుల అరెస్టు

- 576పెట్రో ప్యాకెట్లు-ఆటో స్వాధీనం..

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

పట్టుబడిన మద్యంను చూపుతున్న పోలీసులు...

కర్ణాటకకు చెందిన మద్యంను ఆటోలో తరలిస్తూ బోరంపల్లి గ్రామం వద్ద నిందితులను అరెస్టుచేసినట్లు డిఎస్పీ రవిబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం రూరల్ పోలీసన స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం రూరల్ పోలీస్‌స్టేషన్లో ఎఎస్సై రామాంజినేయులు మరియు పోలీస్ సిబ్బంది కళ్యాణదుర్గం మండలంలోని బోరంపల్లి గ్రామం వద్ద ఆటోలో తీసుకెళ్తున్న 576కర్ణాటక టెట్రా ప్యాకెట్లను అక్రమంగా తరలిస్తున్న కూడేరు మండలంలోని అరవకూరు మరియు అంతరగంగ గ్రామాలకు చెందిన కురుగుంట శివప్రసాద్ మరియు తలారి రామాంజినేయులను అరెస్టు చేశారన్నారు. అక్రమంగా కర్ణాటక మద్యం తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ వైయస్ఆర్....

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న వైకాపా శ్రేణులు

బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్.వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మండల వైకాపా శ్రేణులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గుమ్మఘట్టలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివంగత నేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్‌వైయస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశాడని, ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ కార్యదర్శి బిటిపి గోవిందు, గుమ్మఘట్ట వి.రాఘవేంద్రరెడ్డి, కెఎం రాజు, కాజా హుసేన్, అనంతరెడ్డి, సి.మల్లి, చిదానందగౌడ, గోనబావి రామాంజినేయులు, రాజేష్, బిటిపి వన్నూరుస్వామి, కోనాపురం లక్ష్మీరెడ్డి, బిటిపి నారాయణ మాజీ డీలర్ తిమ్మప్ప, ఎం.రామాంజినేయులు, కె వెంకటేశిరెడ్డి, శివరాజు, కె.పెన్నయ్య, శివారెడ్డి, హెచ్‌బి.ఓబులేషు, శిరిగేదొడ్డి వైయస్ఆర్‌సిపి సోషల్ మీడియా తిప్పేస్వామి, గుమ్మఘట్ట సోషియల్ మీడియా మహేష్, గుమ్మఘట్ట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగు నింపిన నేత వైఎస్ఆర్

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దీపిక

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల జీవితాల్లో వెలుగు నింపారని వైసిపి హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి ఆమె నాయకులతో

వైఎస్ఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లోన మరపురాని మహనేతగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు అందించారని రాజశేఖర్‌రెడ్డి హయాంలో హిందూపురం పట్టణం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. అదేవిధంగా హిందూపురం వైకాపా నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో హిందూపురం పట్టణానికి 650 కోల్లు వెచ్చించి శ్రీరామ్‌రెడ్డి తాగునీటి పథకం ద్వారా హిందూపురం ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చారని అదేవిధంగా హిందూపురం పరిసర ప్రాంతాల్లో ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది నిరుపేదలకు ఆయన పరిపాలనలో ఆర్థిక చేయూతనందించి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశంలో మొట్టమొదటిసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆరోగ్యశ్రీ పథకం, 108, 104 సేవలను తీసుకొచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్‌రాము, డాక్టర్‌బాష, కౌన్సిలర్‌నాగేంద్ర, కొటిపి హనుమంత రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటి సిఎం జన్మదిన వేడుకలు

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం మున్సిపాలిటీ ఒకటవ వార్డు కొల్లకుంట లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఆయన మరింత ఆరోగ్యంగా వుండాలని ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, కౌన్సిలర్ డిఇ రమేష్, జనసేన నాయకుడు ఎస్‌విఆర్ ఫుడ్స్ విశ్వనాథ్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తిలో టిడిపి నేత ఆర్‌బి కమలాకర్ మృతి

-కుటుంబాన్ని పరమార్శించిన ఎమ్మెల్యే జయరాం

బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే జయరాం పరామర్శిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పట్టణంలోని బండగేరి ప్రాంతానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఆర్‌బి కమలాకర్ (44) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. నిమోనియాతో బాధపడుతున్న అతన్ని చికిత్స నిమిత్తం కర్నూల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుని భౌతికకాయానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా వుంటుందని అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత కన్వీనర్ సుధాకర్‌నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షులు బోర్‌వెల్ నాగరాజు, మాజీ పట్టణాధ్యక్షులు నరేంద్రచౌదరి, కోనంకి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు వెంకటరాముడు, రవితేజనారాయణస్వామి, రవితేజ రవి, చికెన్ శీనా, జక్కలచెరువు ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

చిలమత్తూరు, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తహశీల్దార్ ఆనంద్‌కుమార్, ఎస్ఐ మునీర్‌అహమ్మద్‌లు ప్రారంభించారు. అనంతరం 50 మంది రక్తదానం చేశారు. అదేవిధంగా నాయకులు, కార్యకర్తల నడుమ కేక్‌కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అనంతరంనప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎవిరమణ, అగ్గిశ్రీనివాసులు, చిలమత్తూరు మండలఅధ్యక్షులు చిన్నాప్రవీణ్, హిందూపురం పట్టణఅధ్యక్షులు కొల్లకుంట శేఖర్, ప్రభు, ఉపాధ్యక్షులు వెంకటశివ, లక్ష్మణమూర్తి, మండల నాయకులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు కళ్యాణ్, ధర్మేంద్ర, మనోహర్, శివశంకర్, మహేష్, జగదీష్, సోమశేఖర్, రామాంజినేయులు, కృష్ణమూర్తి, రాజశేఖర్, శ్రీకాంత్, టిడిపి నాయకులు తెలుగుయువత మండల అధ్యక్షులు మల్లికార్జున, బిజెపి మండల అధ్యక్షులు హరి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, వెంకట్, వరలక్ష్మి, లక్ష్మినారాయణప్ప, గంగాధర్, హిందూపురం నాయకులు శివ, కన్నా, మౌళి, జనసేన వార్డు మెంబర్స్ శంకరప్ప, లక్ష్మినారాయణ, బాగేపల్లి సంతోష్, నరేష్, కార్తీక్, నవీన్, శివకుమార్, అంజి, సూరి, మహేష్, రాము, సురేష్, శశి, శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి, నాగార్జున, రవి, నవీన్, ఉపేంద్ర, ఇంద్ర, జయప్ప, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

కెజిబిలో మొక్కలు నాటిన కాలవ...

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు...

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

డిప్యూటి సీఎం జన్మదిన వేడుకలు సందర్భంగా మండల పరిధిలోని కెజిబివి స్కూల్‌లో సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విద్యార్థులకు ప్యాడ్, నోటుపుస్తకాలు, పెన్నులు అదితర వాటిని అందించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ డిప్యూటి సీఎం జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి స్వచ్ఛంద సంస్థలు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నిండు నూరేళ్లు బాగుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ మంజునాథ, మండల కన్వీనర్ గిరిమల్లప్ప, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ కాలవ సన్నన్న, టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ, కెజిబివి ప్రిన్సిపాల్ షబానా బేగం, గోనబావి వడ్డే దురగేష్, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

లేపాక్షి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న వైసిపి నాయకులు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన లేపాక్షిలో వైకాపా మండల కన్వీనర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద వున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజన్న స్వర్గస్తులై 15 సంవత్సరాలు గడిచినప్పటికి ప్రతి పేదల గుండెల్లో ఆయన కొలువై వున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం పట్టి పేద విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో వున్నారంటే దానికి కారణం మహనేత చలువేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ఎంపిపి అంజినరెడ్డి, లీలావతి, సర్పంచు ఆదినారాయణ, మంజునాథ్, ఎంపిటిసిలు జెకె ప్రభాకర్, సీనియర్ నాయకులు చలపతి, నారాయణస్వామి, శ్రీరామరెడ్డి, మద్దిపి శ్రీనివాస్‌రెడ్డి, నాయనపల్లి తిప్పన్న, గంగప్ప, ప్రభాకర్, మాధవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, బాలు, నిస్సార్, ఇర్ఫాన్, రవి, సుధా, డీలర్ నరసా, చరణ్‌రెడ్డి, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఓబిరెడ్డి, గోపాలప్ప, ఆదినారాయణరెడ్డి, మద్దిలేటి, రామాంజి, పాల్గొన్నారు.

నూతన ఎస్సైను కలిసిన ఎస్సీసెల్ నాయకులు

కణేకల్లు, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

ఎస్సైని సన్మానిస్తున్న ఎస్సీసెల్ నాయకులు

కణేకల్లు మండల పోలీస్‌స్టేషన్ లో నూతన నంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్‌స్పెక్టర్ నాగమ ధుని టిడిపి మండల కన్వీనర్ లాలెప్ప సమక్షం లో ఎస్సీసెల్ నాయకులు హనుకనహళ్ అంజిబాబు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మాల్యం యల్లపవన, ప్రసాద్, ప్రకాష్, తమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే పనులపై విజన్ డాక్యుమెంట్ రూపొందించాలి

మొదటిపేజి తరువాయి... యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళలో బహుళజాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని, నిరుద్యోగ యువతీ, యువకులు 18 నుండి 30 సంవత్సరాలలోపు వారు అర్హులని, పదవతరగతి, ఇంటర్, డిప్లొమా, బిఫార్మసి, ఐటిఐ, ఎంఫార్మసి, నర్సింగ్, డిగ్రీ, బిటెక్, పిజి చదివిన వారు ఇందులో పాల్గొనవచ్చున్నారు. ఇందులో ఎంపికైన అభ్యర్థులుకు 10 వేల నుండి రూ.30 వేలవరకు జీతం వారి అర్హతను బట్టి నిర్ణయించడం జరుగుతుందని, విద్యార్హత జిరాక్స్ ప్రతులు, ఆధార్‌కార్డు, రెండు ఫోటోలతో హాజరైన సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9182288465, 9676706976 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారిఖయ్యుం, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు క్రమం తప్పకుండా చేయాలి

మొదటిపేజి తరువాయి...

03ATP02_03ATP02.qxd 02-09-2024 PM 11:14 Page 1

ఎట్టకేలకు టీచర్లకు పోస్టింగులు

ఒక మహిళా టీచర్‌కు పోస్టింగ్ పెండింగ్ - అందులో ఇద్దరికి నిబంధనలకు విరుద్ధంగా పోస్టింగులు - వరుస వార్త కథనాల ప్రభావం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త నెల రోజులకు పైగా మాతృశాఖకు రిప్యాట్రేషన్ అయిన టీచర్లకు పోస్టింగ్‌లు ఇవ్వడంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి వ్యవహరించిన నిర్లక్ష్య వైఖరిపై వార్త దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. ఇందుకు జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఏడు మంది టీచర్లలో ఆరు మంది టీచర్లకు మాత్రమే పోస్టింగ్‌లు ఇస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో డి.హీరేహాల్ మండలం దేవరిగి ఎంపిపిఎస్‌లో పనిచేస్తూ ఏఎంవోగా వచ్చిన చంద్రశేఖర్‌రెడ్డికి అదే పాఠశాలలో పోస్టింగ్ ఇచ్చారు. అలాగే బొమ్మనహాల్ మండలం శ్రీధర్‌ఘట్ట జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ ఏఎస్‌వోగా వచ్చిన రాం ప్రసాద్‌రెడ్డికి అదే పాఠశాల, బెళుగుప్ప జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ అసిస్టెంట్ అలెస్కోగా వచ్చిన గోవిందరెడ్డికు కూడా అదే పాశాలల్లో పోస్టింగులు ఇచ్చారు. ఉరవకొండ మండలం వ్యాసాపురం యుపి స్కూల్‌లో పనిచేస్తూ అసిస్టెంట్ ఏఎంవోగా వచ్చిన చంద్రమోహన్‌రెడ్డికి అదే మండలంలో మోపిడి జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టింగ్ ఇచ్చారు. డి.హీరేహాల్ మండలం కాదలూరు ఎంపిపిఎస్‌లో పనిచేస్తూ అసిస్టెంట్ ఏఎంవోగా వచ్చిన మాధవరెడ్డికి రాప్తాడు మండలం హంపాపురం జెడ్పీహెచ్ఎస్, విడపనకల్లు మండలం హవళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తూ అసిస్టెంట్ సిఎంవోగా వచ్చిన గోపాలకృష్ణకు శింగనమల జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టింగ్ ఇస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఉత్తర్వులు జారీ చేసింది. ఓ మహిళా టీచర్‌కు పోస్టింగ్ కేటాయించే విషయంలో కమీషనర్‌కు నివేదిక పంపించినట్లు సమాచారం.

నిబంధనలకు విరుద్ధంగా ఇద్దరికి పోస్టింగ్‌లు : ఫారిన్ సర్వీసులో పనిచేస్తూ మాతృశాఖకు రిప్యాట్రేషన్ అయిన టీచర్లకు ఏ పాఠశాల నుంచి, ఎంత దూరం నుంచి వచ్చారో అదే పాఠశాలలో పోస్టు ఖాళీ లేకపోతే అదే మండలంలో లేదా పక్క మండ లంలో పోస్టింగ్ ఇవ్వాలనే నిబంధన ఫారిన్ సర్వీస్ రూల్స్‌లో వుంది. కానీ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆ ఫారిన్ సర్వీస్ రూల్స్‌కు విరుద్ధంగా ఇద్దరు టీచర్లకు పోస్టింగులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కేం ద్రానికి దాదాపు 70 కిలో మీటర్ల దూరంలో ఉన్న హవళిగి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేసిన టీచర్ గోపాల్‌కృష్ణకు దాదాపు 20 కిలో మీటర్ల దూరం ఉన్న శింగనమల జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లా కేంద్రానికి దాదాపు 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న డి.హీరేహాల్ మండలం కాదలూరు ఎంపిపిఎస్‌లో పనిచేసిన టీచర్ మాధవరెడ్డికి దాదాపు 15 కిలో మీటర్లు దూరంలో ఉన్న హంపా పురం జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టింగ్‌లు ఇచ్చారు. ఈ ఇద్దరు టీచర్లకు వారు గతంలో పనిచేసిన మండలంలోనూ, పక్క మండలాల్లో ఖాళీలు ఉన్నప్ప టికీ నిబంధనలకు విరుద్ధంగా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో పాఠశాలలు కేటాయించడం పలు విమర్శలకు దారి తీస్తుంది.

జిల్లా విద్యాశాఖ కార్యాలయం

గురుపూజోత్సవంకు కమిటీలు ఏర్పాటు ఉత్తర్వులు జారీ

సభావేదిక జెడ్పీ డిఆర్‌డిసి మీటింగ్ హాల్ ఎంపిక ఆహ్వానపత్రికలు కూడా ప్రింటింగ్‌కు సిద్ధం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ (గురువారం) డా.సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకల నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేయలేదని, సభా వేదిక ఎంపిక చేయకపోవడంపై ఈనెల 2న వార్త దినపత్రికలో జిల్లా స్థాయి గురుపూజోత్సవానికి మూడు రోజులే గడువు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి జిల్లా యంత్రాంగం స్పందించింది. సోమవారం సభా వేదిక జెడ్పీ డిఆర్‌డిసి మీటింగ్ హాల్‌ను ఎంపిక చేసి ఆహ్వాన పత్రికలో పొందుపరుస్తూ ఆహ్వాన పత్రికను మంగళవారం ప్రింటింగ్ చేయడానికి సిద్ధం చేశారు. అంతే కాకుండా గురుపూజోత్సవం వేడుకల నిర్వహణకు నోడల్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, స్టేజ్ ఆర్గనైజింగ్ కమిటీ, పబ్లిక్ రిలేషన్ కమిటీ, డాక్యుమెంటేషన్ కమిటీ, రెప్రెసెంటేషన్ కమిటీ, లాజిస్టిక్ కమిటీ, ఆర్గనైజింగ్ కమిటీలు ఇలా మొత్తం 8 కమిటీలను 84 మందితో ఏర్పాటు చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి బి.వరలక్ష్మి సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

నేడు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం : ఈనెల 5వ తేదీ జరిగే జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకల నిర్వహణకు, అవార్డులకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నగరంలోని ఉపాధ్యాయ భవనంలో ఉపాధ్యాయ సంఘాలతో జిల్లా విద్యాశాఖ అధికారిణి సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఇదే విషయంపై ఇటీవల నిర్వహించిన సమావేశంలో నాయకులు అడిగిన ప్రశ్నలకు జిల్లా విద్యాశాఖ అధికారిణి స్పష్టమైన వివరాలు తెలియజేయకపోవడంతో మరొక సారి నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అయితే ఈ సమావేశం సమయం మధ్యాహ్నం 3 గంటలకు కావడంతో ఆ సమయంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాఠశాలల్లో ఉంటారు. అలాంటప్పుడు సమావేశం సమయానికి ఏ విధంగా వస్తారో సమయం నిర్ణయించిన అధికారికే తెలియాలి.


కమిటీలు ఏర్పాటు చేసిన ఉత్తర్వులు

సంక్షేమ పథకాలకు వన్నెతెచ్చిన నేత వైఎస్ఆర్

వైసిపి నాయకుడు నీరుగంటి నారాయణరెడ్డి.

అనంతపురం రూరల్,సెప్టెంబర్02ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు వన్నె తెచ్చిన నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డినేన్నాన్ని వైఎస్ జగన్ అభిమాన సంఘం అధ్యక్షులు కట్టకిందపల్లి వైసిపి నాయకుడు నీరుగంటీ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కట్టకిందపల్లి గ్రామంలోని ఆయన పొలంలో కూలీలతో కలసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేచి వర్ధంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు వన్నె తెచ్చిన నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డినేన్నారు.అదే విధంగా అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా సాగిస్తూ వైఎస్ఆర్ పాలనను ముందుకు సాగించడం జరిగిందన్నారు.ప్రజా ప్రభుత్వం అన్నమాటకు స్వచ్ఛమైన నిర్వచనం వైఎస్ఆర్ పాల నేన్నారు .వైఎస్ఆర్ మరణించి 15 సంవత్సరాలు అయిన కొట్లాది గుండెల్లో కొలువైన నేత వైఎస్ఆర్ ఒక్కరేన్నారు. వైఎస్ఆర్ బౌతికంగా మన మధ్య లేకపోయిన ప్రజల గుం డెల్లో ఆయన చిరస్థాయిగా ఉ న్నార న్నారు. వైఎస్ఆర్ పాల నలో రాష్ట్రంలో తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంత గానోఉపయోగపడ్డా యన్నారు. వైఎస్ఆర్ పాలనను నేడు దేశంలోని ఎంతో మంది నాయ కులకు స్ఫూర్తిగా తీసుకుని పాలన సాగితుండంతో వైఎస్ఆర్ స్ఫూర్తి ప్రదాతగా నిలిచిపోయారన్నారు. కరువు జిల్లా అయినై అనంతలో వ్యవసాయాన్ని పండుగ చేసిన మహా నేత వైఎస్ఆర్‌నేన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు రైతు కూలీలు పాల్గొన్నారు.

వైఎస్సాఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పామిడిని అగ్రగామిగా నిలుపటమే టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ లక్ష్యం

- గుడ్‌మార్నింగ్ పామిడి కార్యక్రమంలో టిడిపి నాయకుల వెల్లడి

పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

అభివృద్ధిలో పామిడి మండలాన్ని అగ్రగామిగా నిలుపటమే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ లక్ష్యం అని ఆపార్టీ నాయకులు ఆర్.ఆర్.రమేష్, కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్ పేర్కొనా న్నారు. టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు గుడ్‌మార్నింగ్ పామిడి కార్యక్రమంలో బాగంగా సోమవారం గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండాపురం గ్రామంలో పర్యటించిన ఆపార్టీ నాయకులు అక్కడ నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధికి పాటుపడాలన్నదే గుడ్‌మార్నింగ్ పామిడి కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యం అన్నారు.

డ్రైనేజీ అస్థవ్యస్థంగా తయారైందని అందువల్ల గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టాలని ప్రజలు టిడిపి నాయకుల దృష్టికి తీసుకురాగా స్పందించిన వారు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌ను సంప్రదించి సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్ర కమ లో టిడిపి నాయకులు బొమ్మా మోహన్, రంగస్వామి, శ్రీనివా సులు, రాజు, రామాంజనే యు లు, రవి, శ్రీరాములు, హరి నాథ్‌యాదవ్, నిరంజన్, భాస్క ర్, షేక్షావలి, ఓబులేసు, పురుషోత్తం, రాజ శేఖ ర్‌గౌడ్, రమేష్, నరసప్ప, రమే ష్, మధు, కరూరు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై డ్రైనేజీనీటిని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ఆలమూరు సచివాలయంలో కంప్యూటర్లు చోరి చేసిన దొంగలు

పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్యదర్శి సర్దార్‌వలి

అనంతపురం రూరల్,సెప్టెంబర్02ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామ సచివాలయంలో ఆదివారం రాత్రి దోంగలు దొంగతానికి పాల్పడి సచివాలయంలో గల రెండు కంప్యూటర్లు వాటికి సంబందించి సామగ్రిని దొంగలించడంతో పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి దొంగతనం జరిగిన విషయాని రూరల్ పోలీసులకు తెలియజేసి స్టేషన్ వెళ్లి సచివాలయంలో ఏమి ఏమి దొంగలించపోయరో వాటీని ఆయన లిఖీతపుర్వకంగా ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భ ంగా కార్యదర్శి సర్దార్‌వలి మాట్లాడుతూ ఆగస్టు 31న శనివారం గ్రామ సచివాలయ ఉద్యోగులు అందరు పెన్షన్లు పంపిణీ ముగించుకుని సచివాలయంనకు తాళం వేసి ఇంటీకి వెళ్ళడం జరిగిందని సెప్టెంబర్ 1 ఆదివారం సెలవు కావడంతో సిబ్బంది ఎవరు విధులకు హజరూ కాలేదని తిరిగి సోమవారం పంచాయితీ కార్మికుడిగా పనిచేస్తున్న బోగే నరేష్ వచ్చి చూడగా సచివాలయంనకు వెసిన తాళం పగులగొట్టీ ఉండంతో ఆ విషయాని మా దృష్టికి తీసుకరావడంతో వెంటనే నేను సచివాలయం సిబ్బందితోను గ్రామ పెద్దలతో కలసి సోమ వారం ఉదయం 10 గంటలకు సచి వాలయంనకు వెళ్ళి చూడగా అక్కడ రెండు కంప్యూటర్లు, వాటీకి సంబందించిన సామాగ్రీ దొంగతనం చేసినట్లు గురించి వెంటనే రూరల్ పోలీసులకు ఫిర్యాధు చేయడంతో వారు కేసు నమోదు చేయడం జరిగింద న్నారు.

సచవాలయంలో చోరి కావడంతో ఖాళీగా కనిపిస్తు బెంచిలు

బైబిల్ మిషన్ చర్చి వార్షికోత్సవంను విజయవంతం చేద్దాం

జిల్లా పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

అనంతపురం రూరల్,సెప్టెంబర్ 02ప్రభాతవార్త:

అనంత జిల్లా పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే బైబిల్ మిషన్ చర్చ 7వ వార్షికోత్సవంను విజయంతం చేద్దామని అసోసి యేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు. సోమవారం అసోసి యేషన్ కార్యాలయంలో రాచానపల్లిలో రెడ్డివారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించి వార్షికో త్సవంకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రెడ్డివారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ జిల్లా పాస్టర్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న గురువారం లలిత కళాపరిషత్‌లో బైబిల్ మిషన్ చర్చ్ 7వ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వార్షికోత్సవంలో రాయలసీమ బైబిల్ మిషన్ అభిషిక్తులు,మరియు సమైక్య క్రైస్తవ విశ్వాసులు పాల్గొనడం జరుగుతుందని కావున జిల్లాలోని దైవ సేవాకులు, వివిధ చర్చిల పాస్టర్ల అందరు పాల్గొన్ని ఈ వార్షికోత్సవం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వార్షికోత్సవంనకు సంబం దించిన పోస్టర్లను వారు విడు దల చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్. బందెల రాజు, పాస్టర్లు పి. మార్క్, జిఆర్.ఆనంద్, మనష్షే, రూఫ స్ కుమార్, శాంతవర్ధన్, లాబా ను సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బైబిల్ మిషన్ చర్చి వార్షికోత్సవ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం.

పామిడి సిఐ బదిలీ ఘనంగా సన్మానించిన నాగలగుడ్డం వెంకటరమణ

శింగనమల,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

పామిడి మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌లో సిఐగా రాజశేఖర్‌రెడ్డి బదిలీ అయిన సందర్భంగా నాగుల గుడ్డం వెంకటరమణ సిఐని కలిసి పూల బొకేలతో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగల గుడ్డం వెంకటరమణ మాట్లాడుతూ.. పామిడి మండలంలో ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా సిఐ చేసిన సేవలను కొనియాడారు. అలానే ఆయన ఎక్కడ సిఐ రాజశేఖర్‌రెడ్డి ఎక్కడున్నా దేవుడు ఆయురారోగ్యాలు ఆయనకు అందించాలన్నారు. అలాగే ప్రజలకు తమ సేవలను అందించి ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.

సిఐని సన్మానిస్తున్న నాగలగుడ్డం వెంకటరమణ

ఎందరికో స్ఫూర్తి వైఎస్ఆర్ ఆయన ఆశయాలను కొనసాగిస్తాం

అనంతపురం రూరల్,

సెప్టెంబర్ 02 ప్రభాతవార్త:

దివంగత ముఖ్యమంత్రి డాక్ట ర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దేశంలోని ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని ఆయన ఆశయా లను కొనసాగిస్తామని అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ వైసిపి యూత్ పేర్కొన్నారు. రూరల్ మండలంలోని కందు కూరు గ్రామంలో సోమవారం వైఎస్ ఆర్ 15వ వర్ధంతిని గ్రామ యూత్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేచి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహిం చా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఉమ్మడి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజలం దరికి సంక్షేమ పథకాలు అందించిన మహ వ్యక్తి వైఎస్ఆర్‌నేన్నారు. అదే విధంగా రాష్ట్రంలోని ప్రజా భీష్టానికి అనుగుణంగా సుపరిపాలన అందించిన వ్యక్తి వైఎస్ఆర్ నేన్నారు. రాష్ట్రంలో రాజన్న రాజ్యం జగన్నతో సాధ్య మన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళ్ళర్పిస్తున్న కందుకూరు వైకాపా నాయకులు

జనసేనాని బాటలో మేము సైతం

అనంతపురం కల్చరల్,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

ప్రకృతి ప్రేమికుడైన ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాటలోనే మేము సైతం అంటూ సోమవారం జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికులు శ్రీకారం చుట్టినట్లు పార్టీ నాయ కులు దంపెట్ల శివ పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గం లోని శింగనమల, బుక్కరాయ సముద్రం మండలం ఎంపిడిఓ కార్యాలయాల్లో క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దంపెట్ల శివ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని వంద మందికి జనసేన పార్టీ తరపున ఉచిత పారిన్ లాంగ్వేజ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా స్పానిష్, జప నీస్, ఫ్రెంచ్, కొరియన్ లాంగ్వే జ్‌లలో వంద మంది చొప్పున 400 మం దికి ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం

శింగనమలలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

శింగనమల,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి కొణిదలె పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో రామస్వామి దేవాలయంలో టిడిపి, జనసేన పార్టీల నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడి పి నాయకులు, జనసేన పార్టీల నాయకులు సి.వెంకటేష్, బోయ సత్యనారాయణ, బండి వెంకట నారాయణ, శంకర్‌నారాయణ, రాజాబాబు, సోదనపల్లి శ్రీనివాసులు, గంట శివ, మాసుల్ ప్రకాష్, బాషా, నల్లప్ప, పవన్, ఫకృద్దీన్, నాగేంద్ర, జడేజా, నాగరాజు, గుర్రప్ప, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న జనసేన, టిడిపి నేతలు

మచ్చా దత్తారెడ్డి సూపర్ సెంచరీ

- II భారి సిక్సర్లు,13 బౌండరీలతో మచ్చా దత్తారెడ్డి 181(155) - మచ్చా దత్తారెడ్డి కెప్టెన్ ఇన్నింగ్స్ - అనంతపురం జట్టు బారి స్కోర్ 553 పరుగులకు అలౌట్

అనంతపురం క్లాక్‌టవర్,సెప్టంబర్ 2,ప్రభాతవార్త: ఆంధ్రా క్రికెట్ అసోసియోషన్ ఆధ్వర్యంలో కడప పట్టణంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి క్రికెట్ స్టేడింలో జరుగుతున్న అండర్-23 ఆంధ్రా సౌత్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో అనంతపురం జిల్లా జట్టు కెప్టెన్ రంజీ క్రీడాకారుడు మచ్చా దత్తారెడ్డి సూ ర్‌సెంచరీతో ఆకట్టుకున్నారు. అనంతపురం కడప జట్ల మధ్య జరుగుతున్న పోటీలో అనంతపురం జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. దత్తారెడ్డి 11 సిక్స ర్లు,13 పోర్లతో 155 బంతులకు 181 పరుగులు చేశారు. నలుమూలల పోర్లు,సిక్సర్లతో కడప బౌలర్లకు చమటలు పట్టిం చారు.మచ్చా దత్తారెడ్డి 96 బంతుల్లో 100 పరుగులు పూర్తిచేసి సెంచరీని నమోదు చేసుకున్నారు.కడప బౌలర్లు అస్‌లా మ్ 5 వికెట్లు,అదిర్ హుషేన్ 4 వికెట్లు,విజయ్ ఒక వికెట్ తీసుకున్నారు.ఈ మ్యాచ్‌కు అంపైర్లుగా విశ్వ నథ్,నితిన్ కుమారులు వ్యవహరించారు.

మచ్చా దత్తారెడ్డి

వైఎస్ఆర్‌కు ఘననివాళులు

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

దివంగత మహానేత ఆరోగ్య శ్రీ ప్రధాత స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా అనంతపురం జిల్లా పార్టీ కార్యాలయంలో, జడ్పి ప్రాంగణంలో గల మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహా నికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి అన్న, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ గిరిజమ్మ, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు విభాగాల నాయకులు పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

మా ప్లెక్సీ ఫ్రేమ్‌లో మేము ప్లెక్సీ వేసుకుంటాం

- వైఎస్ఆర్‌సిపి నాయకులు - శాంతి భద్రతలకు విఘాతం కలిగితే కఠిన చర్యలు - సిఐ కౌలుట్లయ్య

శింగనమల,

సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రామ స్వామి దేవాలయం వద్ద తమ ప్లెక్సీ ఫ్రేమ్ కొన్ని సంవత్సరాలుగా ఉందని అందులో తాము ప్లెక్సీలు వేసుకుంటామని సోమవారం సర్కిల్ ఇన్స్ పెక్టర్ కౌలుట్లయ్యను మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, వీరాంజినేయులు, మిద్దె కుళ్లాయప్ప, బండి లలితా కళ్యాణి తదితరులు కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు సిఐకి తెలియజేస్తూ.. తాము వేసిన ప్లెక్సీ ప్రేమ్‌లో ఇతరులు ప్లెక్సీ కట్టుకున్నారని, తమ ప్లెక్సీలో ఫ్రేమ్‌లో తాము వినాయక చవితికి ప్లెక్సీ వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ.. ప్లెక్సీల విషయంలో మండల అధికారులు, పంచాయితీ అధికారుల అనుమతితో చూసుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యా లకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. ఏదైనా కార్యక్రమం చేయాల నుకుంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆయన తెలిపారు.

వైసిపి నాయకులతో మాట్లాడుతున్న సిఐ కౌలుట్లయ్య

ఘనంగా జనసేన అధినేత జన్మదిన వేడుకలు

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఆ పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు ఆధ్వర్యంలో ఆ పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణెదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి క్లీన్ ఆంధ్ర గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కాయగూరల లక్ష్మిపతి, వెన్నెల కృష్ణ, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, పేరూరు శ్రీనివాసులు, నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గ్రంది దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, రామ మద్దిలేటి, తోట ప్రకాష్, జి.శ్రీనివాసులు, వెంకటేషులు, రామ్మోహన్, కిరణ్‌కుమార్, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సిపిఐ ధర్నా

మండల తహశీల్దార్ పుణ్యవతికి మెమ రాండం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

బుక్కరాయసముద్రం, సెప్టెం బర్ 2 ప్రభాతవార్త

నిత్యవసర వస్తువుల ధరల ను తగ్గించాలని సిపిఐ శింగన మల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో సోమవారం బుక్కరా యసముద్రం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిం చా రు. మండల తహాశీల్దార్ పుణ్య వతి కి మెమరాండం సమర్పించి,అనంతరం వారు ఈ సందర్భంగ మాట్ల డుతు నిత్యవసర వస్తులతోపాటు మండల పరిదిలోని గత 20 సంవత్సరాలు పైబడి నివాసం ఉంటున్న అన్ని కాలనీ ప్రజలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని, డీజల్,గ్యాస్,పెట్రోల్ రేట్లు తగ్గించాలని రేషన్ షాపులో 15 రకాల నిత్య వసర సరుకులు పంపి ణీచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు చేతివృత్తిదారుల సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి సివి హరికృష్ణ,జిల్లా రైతు సంఘం నాయకులు బండి రామక్రిష్ణ,భాష,బిహెచ్చిఎస్ నాయకులు రామాంజినేయులు, శ్రీనివాసులు,దాదు,రాము,శాఖ కార్యదర్శిలు నాగరాజు, కర్ణ

04ATP02_04ATP02.qxd 02-09-2024 PM 10:58 Page 1

వరద బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ప్రకాశం బ్యారేజీవద్ద వరద ఉద్ధృతిని పరిశీలించిన మంత్రి

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వరద బాధితులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం ఆయన విజయవాడలోని ప్రకాశం బ్యారేజీవద్ద వరద ఉద్ధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో కాలువల పూడిక తీయడంలో నిర్లక్ష్యంవల్ల ఈ నష్టం వాటిల్లిందన్నారు. వరద బాధితులకు సహాయం చేయడంలో ఆర్థికశాఖకు పరిమితులు ఉండకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

ప్రకాశం బ్యారేజీవద్ద వరద ఉద్ధృతిని పరిశీలిస్తున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

రాజకీయ ఉద్దండుడు పవన్‌కళ్యాన్

- దనుంజయ ఆధ్వర్యంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ జన్మదిన వేడుకలు

పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

రాజకీయాల్లో అనితికాలంలో అపార అనుభవాన్ని ఘడించిన జనసేనపార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాన్ రాజకీయ ఉద్దండుడుగా గుర్తింపును పొందాంˇని ఆపార్టీ మండల అధ్యక్షులు దనుంజయ పేర్కొన్నారు. రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాన్ జన్మదినోత్స వేడుకలను పుర ష్కరించుకుని సోమవారం జనసైనికులు ఆయ న నిలువెత్తు చిత్రపటాన్ని పట్టణంలో ప్రదర్శిస్తూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర సర్కిల్ నందు కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకు న్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సినిమా రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న పవన్‌కళ్యాన్ జనసేనపార్టీని స్థాపించి తన వ్యవహారశైలితో అపర చానక్యుడిలా వ్యవహరించి అందిస్తున్న సేవలు రాజకీయాలకే వన్నే తెచ్చాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాన్ మంచి పరిపాలానాదక్షులుగా ఖ్యాతిని ఘడించారని తెలిపారు.

భావితరానికి పవన్‌కళ్యాన్ ఆదర్శం : అటు సినిమా ఇటు రాజకీయ రంగాల్లో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న పవన్‌కళ్యాన్ భావితరానికి ఆదర్శంగా నిలుస్తున్నారని బలిజసంఘం నాయకులు కొనియాడారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ జన్మదినోత్సవ వేడుకలను పురష్కరించుకుని బలిజసంఘం నాయకులు ప్రభు త్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. సినిమా నటు డుగా మంచి గుర్తింపును సాధించిన పవన్‌క ళ్యాన్ రాజకీయంగా జనసే నపార్టీని స్థాపించి రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదగటం జరిగిందన్నా రు. వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్న పవన్‌కళ్యాన్ రాజకీయంగా ప్రత్యామ్నాయ శక్తిగా అవతరించాడని భవిష్యత్తులో ఆం ధ్రప్ర ˇదేశ్‌కు పవన్‌కళ్యాన్ ముఖ్యమంత్రి కావటం తద్యమని అన్నారు. ఈకార్య క్రమంలో జనసైనికులు లాలుస్వామి, ఖాజా, జమీర్, వేణు, పెన్నోభులేసు, షేక్షావలి, శరత్, జగదీష్, రాము, శ్రీనివాసులు, కుమార్, బలి జసంఘం నాయకులు నాగభాస్కర్, పసుపులేటి సురే ష్, మంజూ, సంపత్ చెన్నకేశవ, రామాంజనేయులు, నాగరాజు, దాసరి రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాన్ జన్మదినోత్సవాన్ని పురష్కరించుకుని ర్యాలీ చేస్తున్న జనసైనికులు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న జనసైనికులు.

.రోగులకు పండ్లు, బ్రెడ్లను అందజేస్తున్న బలిజసంఘం నాయకులు.

మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతని కలిసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కనగానపల్లిమండలం వెంకటాపురం గ్రామంలోమాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాద పూర్వకంగా కలసిన కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు,రాజగోపాల్, కళ్యాణ దుర్గం టిడిపి నాయకులు ముందుగా వెంకటాపు రంలోని పరిటాల రవీంద్ర ఘాట్ వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళి అర్పించారు.

అనంతరం పరిటాల నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే సునీత, వారి కుమారులు ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరాములు, సిద్దార్థలను కలిసి మాట్లాడారు.

పరిటాల ఘాట్ వద్ద నివాకులు అర్పిస్తున్న అమిలినేని సురేంద్రబాబు

పరిటాల సునీతకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న అమిలినేని సురేంద్రబాబు

మొక్కల పెంపకంతోనే పర్యవరణ పరిరక్షణ సాధ్యం

- జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మొక్కల పెంపకంతోనే పర్యవరణ పరిరక్షణ సాధ్యం అవుతుందని జేఎన్‌టియు విసి సుదర్శనరావు పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన ఐటి వింగ్ నాయకులు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఎన్ఎస్ఎస్ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలు హాజరై మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఎన్టఇయుఏ విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. కరువు ప్రాంతమైన అనంతపురంలో మొక్కల పెంపొందించాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు. పచ్చదనం పెంపొందితే పర్యవరణ సమతుల్యత ఏర్పడి వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్ర మంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శారదతోపాటు జనసేన నాయకులు జయరామిరెడ్డి, చరణ్, లక్ష్మణ్, సురేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న జేఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

చెరగని జ్ఞాపకం పెద్దాయన వైఎస్ఆర్

- వైఎస్ఆర్ కలలను సాకారం చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి - వైఎస్ఆర్ వర్ధంతి సభలో వైసీపీ నాయకుల వెల్లడి

పామిడి, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలతో నిరుపేదల అభ్యున్నతికి పాటుపడిన చెరగని జ్ఞాపకం పెద్దాయన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అంటూ వైసీపీ పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శోభామధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీచైర్మెన్ పెమ్మక చెన్నకేˇపరెడ్డి, సీనియర్ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ 15వ వర్ధింతిని పురష్కరించుకుని సోమవారం పట్టణ ంలోని ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కరువు జిల్లా అనంతపురంను సస్యశ్యామం చేసేందుకు అహర్నిశలు శ్రమించారని తెలి యజేస్తూ హంద్రీనీవా ప్రాజెక్టు, హెచ్చెల్సీ ఆధునీకరణపై ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించటం, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజురీయంబర్స్‌మెంట్ ఇతరత్ర అనేక స ంక్షేమ పథకాలను అమలుచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ ఆర్ మహోన్నతుడని అన్నారు. వైఎస్ఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన పథకాలు ప్రజానికం జీవితాల్లో సంతోషాన్ని నింపిం దన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అన్నివార్గల ప్రజల ఆర్థికాభివద్ధికి చేయూత నందించి దైవంతో సమానంగా నిలిచాడన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయటంలో తండ్రి వైఎస్ఆర్‌ను మించిన తనయుడిగా గుర్తింపు పొందిన జగనన్న మాట తప్పడు మడమ తిప్పడని ఆయన ప్రకటించిన విధంగా నవరత్నాలను వందశాతం నెరవేర్చటమే అందుకు నిదర్శనం అన్నారు. దేశంలోనే తిరుగులేని నాయ కుడిగా గుర్తింపు పొందిన జగన్మో హన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయటానికి సైనికు ల్లా కృషి చేస్తామని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వాసు పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ల ను అందజేశారు. ఈకార్య క్రమంలో వైసీపీ నాయకులు బైపిరెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, పార్వతీ శ్వర్‌రెడ్డి, మునగల రంగనాయకులు, పామిడి సూరి, ఈశ్వర్‌రెడ్డి, తవిశెల కృష్ణారెడ్డి, ఐడియా మధుసూదన్‌రెడ్డి, నీలూరు హరినాథ్‌రెడ్డి, బి.కే.రహీమ్, సాలెహా, రజాక్, వంకరాజుకాల్వ నరశింహ, మిడుతూరు రామచంద్ర, డీలర్ రమణ, చంద్రశేఖర్‌రెడ్డి, మూలి నాగేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, నారాయణ స్వామి, సుంకన్న, నాగేష్ యాదవ్, శివయాదవ్, మహేశ్వర్‌రెడ్డి, పుల్లయ్య, వెంకటేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైసీపీ నాయకులు

సబ్సిడిపై ఉలవలు పంపిణీ

శింగనమల, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మండల పరిధిలో వ్యవసాయం చేయకుండా బీడు పెట్టుకున్న రైతులకు 80 శాతం రాయితీపై ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు పంపిణీలో భాగంగా ఉలవ విత్తనాలు సాగు చేయదలచిన రైతులు మీ రైతు సేవా కేంద్రాల్లో వ్యవ సాయ సిబ్బందిని సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవానలి మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండలానికి ప్రస్తు తం 500 క్వింటాళ్లు ఉలవలు కేటాయించడం జరిగిందని, క్వింటాల్ పూర్తి ధర 8700 రాయితీపోగా 6960 పోను రైతు చెల్లించాల్సిన ధర 1740 రూపాయలు, 10 కెజిల ఉలవల పాకెట్ ధర 174 రూపాయలు అని తెలి పారు. కావాల్సిన వారు కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు.

ఏఓ అన్వేష్ కుమార్

పరిటాల సునీత శ్రీరామ్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన అమిలినేని సురేంద్రబాబు

పరిటాల సునీత, శ్రీరామ్‌లతో మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

రామగిరి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సోమవారం వెంకటాపురం గ్రామంలోని కీ.శే.పరిటాల రవీంద్ర ఘాట్‌ను సందర్శించారు. అనంతరం గౌరవ పూర్వకంగా రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లను కలిశారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త మహానేత వైఎస్ఆర్

- అనంత జిల్లా సస్యశ్యామల గత వైఎస్‌దే - వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం
- వైఎస్ఆర్ వర్ధంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాల సృష్టికర్త దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా జిల్లా వైసీపీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డితోపాటు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, నగర మేయర్ వసీంతోపాటు పలువురు ముఖ్య నేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజా సంక్షేమ పాలనతోపాటు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను అందించారన్నారు. దేశానికే ఆదర్శంగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయెంబర్స్ మెంట్ వంటి ఎన్నో పథకాలను అందించి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. జలయజ్ఞం ద్వారా కృష్ణ జలాలను వెనుకడిన రాయలసీమ జిల్లాలకు తీసుకొచ్చి కరువుకు నిలయమైన అనంతపురంను సస్యశ్యామలం చేశారని కొనియాడారు. ప్రజల మధ్య లేకుండా 15 ఏళ్లు గడిచినా నేటికీ దివంగత నేత వైఎస్ఆర్‌ని ప్రజలు తలుచుకుంటున్నారంటే ఆయన అందించిన అభివృద్ధి, సంక్షేమ పాలనే నిదర్శనమన్నారు.ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అనేక విప్లవాత్మక పథకాలను తీసుకొచ్చి ప్రజల ముంగిటకే సంక్షేమ పాలనను అందించారని కొనియాడారు. కరోనా వంటి విపత్తులో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రస్తుతం తుఫాను ప్రభావం వల్ల విజయవాడతోపాటు పలు ప్రాంతాల ప్రజలు అతలాకుతలం అవుతున్నారంటే ప్రస్తుత కూటమి ప్రభుత్వ వైఫల్యమే నని విమర్శించారు. ప్రజలను అప్రమత్తం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబా బునా యుడు ప్రభుత్వం తీవ్రంగా వైఫల్యం చెందిందని విమ ర్శించారు. అంతేకాకు ండా వరద బాధితులను ఆదుకోవడ ంలో ప్రభుత్వం విఫలమైందని మండి పడ్డారు. ప్రజలకు అండగా నిలవాల్సిన సమయంలో సైతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ విమర్శలు చేస్తుండటం సిగ్గుచేటు అన్నారు. పార్టీలకు అతీతంగా వరద బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పి స్తున్న మాజీ ఎమ్మెల్యే అనంత, వైసీపీ నేతలు

ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో భూసేకరణ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

వివిధ జాతీయరహదారులు, పవర్‌గ్రిడ్, కార్పోరేషన్, ఏపి సోలార్ పవర్ కార్పోరేషన్, ఏపి ట్రాన్స్‌కో, రైల్వే, ఏపిఐఐపి, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ చిత్తశుద్ధితో చేపట్టాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-42, పవర్‌గ్రిడ్ కార్పోరేషన్, ఏపి సోలార్ పవర్ కార్పోరేషన్, ఏపి ట్రాన్స్‌కో, రైల్వే, ఏపిఐఐపి, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు.

అవసరమైన చోట్ల గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆర్డీఒలు, తహశీల్దార్లకు సూచించారు. ఆయా శాఖల మధ్య సమన్వయం వుండాలని, భూసేకరణ సజా వుగా నిర్వహిం చాలని, నివేదికలు సకాలంలో పంపిం చాలన్నారు. కోర్టు కేసులు వుంటే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడి విగ్రహాలను వాడాలని ప్రజలకు, నాయకు లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మట్టి వినాయకుని విగ్రహాలు వాడేవిధంగా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఒలు శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, నేషనల్ హైవే డిఇ రామ చంద్రారెడ్డి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, ఎన్‌డిసి కరుణకుమారి, ఆర్డీఒ కార్యాలయం డిఏఒ విజయ లక్ష్మి, తహశీల్దార్లు బాలాజీ, పుణ్యవతి, కలెక్టరేట్ జి-సెక్షన్ సూపరిం టెండెంట్ రియా జుద్దీన్, ఇఇ శివశంకర్‌నాయుడు, నేషనల్ హైవే అధికా రులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

బాధ్యతలు చేపట్టిన జిల్లా అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా నూతన అదనపు ఎస్‌పి (అడ్మిన్)గా సోమవారం ఆర్ల శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్‌పి ఛాంబర్ నందు ఆయన జిల్లా ఎస్‌పి వి.రత్నను మర్యాద పూర్వకంగా కలుసు కొని పూలమొక్కను అందించారు. అనంతరం తన ఛాంబర్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టగా, పలువురు పోలీసు అధికారులు ఆయనకు పూలబొకేలు అందించిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీసత్యసాయిజిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షంచే విధంగా ఎస్‌పి ఆదేశాల మేరకు పని చేస్తానని ఆయన తెలియజేశారు. ఆర్ల శ్రీనివాసులు నంద్యాల జిల్లా ఉడామాల్పుగ్రా మంకుచెందని వారు కాగా, బిఇడి, ఎంఎ హిస్టరీ చేశారు. 1991లోహైదరాబాద్ అంబర్‌పేట్ పిటిసిలో శిక్షన పొంది సవిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగంలో చేరారు. 1992లో పుట్టపర్తి పిఎస్‌లో, 1992 నవంబర్ నుండి 1993 నవంబర్ వరకు నార్పల పిఎస్‌పలో , 1993 నుండి 1994 వరకు కదిరి పట్టణ పిఎస్ పలో, నవంబర్ 1997 నుండి 1998 జులై వరకు పెనుకొండ పిఎస్ లో, 1998నుండి 2002 వరకు అనంతపురం ఓల్డ్‌టౌన్ పిఎస్‌లో, ఫిబ్రవరి 2002 నుండి నవంబర్ 2002 చిత్తూరు 1టౌన్ పిఎస్‌లో అనంరతం మే, 2003 వరకు సికెపల్లిలో, కూడేరు, కల్యాణదుర్గం, బుక్క రాయసముద్రం పిఎస్‌లతో పని చేసిన అనంతరం ఫిబ్రవరి 12, 2005లో సిఐగా పదోన్నతి పొందిఎస్‌పిఎఫ్, ఇటుకులపల్లి సర్కిల్, అనంతపురం, సిఐడి కర్నూలు, అనంతపురం టౌటౌన్ పిఎస్, అనంతపురం సిసిఎస్, 2014లో వైఎస్ఆర్ జిల్లా రాజంపేట పిఎస్‌లలో పని చేశారు. 2014 లో డిఎస్‌పిగా పదోన్నతి పొంది అనంత పురం పోలీస్ ట్రైనింగ్ కళాశాల, కదిరి సబ్‌డివిజన్, అనంతపురం దిశా పిఎస్, ఎలూరు జిల్లా పోలీవడం డిఎస్‌పిగా, మంగళగిరి డిజిపి కార్యాల యంలో విఆర్‌పై, నెల్లూరు ట్రాఫిక్ డిఎస్‌పిగా, ప్రస్తుతం ఆగస్టు 05, 2024 వరకు పెనుకొండ సబ్ డివిజన్ డిఎస్‌పిగా పనిచేసి పదోన్నతిపై అదనపు ఎస్‌పిగా ప్రస్తుతం నియమితులు కావడం జరిగింది. ఆయన 558 అవార్డులు పొందగా, అడ్వాన్స్ ఇంక్రిమెం ట్-1, క్యాష్‌రివార్డులు 82, కమెండేషన్ అవార్డులు 16, అప్రిసియేషన్ అవార్డులు 06, గుడ్ సర్వీస్ ఎంట్రీలు 419 (జిఎస్ఇఎస్), ఆంధ్రప్రదేశ్ సేవా పతకం 2006, ఆంధ్రప్రదేశ్ ఉత్తమ సేవ పతకం 2013, అతిఉ త్కృష్ట సేవా తపకం 2019(కేంద్రప్రభుత్వంతో) మెరిట్ సర్టిఫికెట్లు 19, మెరిటోరియస్ ఎ ంట్రీలు 11, 2021లో రాష్ట్ర డిజిపి కండేషన్ డిస్క్ అవార్డులు అందుకున్నారు. వీటితోపాలు 11 కేసులలో ప్రధాన విజయాలు సాధించి బహుమతులు పొందారు. 2020లో కోవిడ్ సమయంలో అనంతపురం జిల్లా తాడిపత్రి నందు చేసిన సేవా కార్యక్రమాలకుగాను అప్పటి రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది.

బాధ్యతలు చేపట్టిన జిల్లా అదనపు ఎస్‌పి ఆర్ల శ్రీనివాసులు

అదనపు ఎస్‌పిగా బాధ్యతలు తీసుకుంటున్న దృశ్యం

ఖాకీ వేసుకున్న మీరు దేవుడు మతం మహత్యాల పేరుతో మోసం చేసే వారిపై ఓ కన్నేసి ఉంచాలి - తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని పోలీస్ శిక్షణ కళాశాలలో (పిటిసి) మానవత సంస్థ ఆధ్వర్యంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హరినాథ్‌రెడ్డి అధ్యక్షతన, రక్తదానం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై మానవత కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కో కన్వీనర్ సలీమ్ మాలిక్‌లు ప్రసంగించారు. తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి ప్రసంగిస్తూ, మీ వ్యక్తిగతంగా రక్తదానం చేసి ఏ ఒక్కరిద్దరు కో మంచి చేయగలుగుతారు. అదే క్షేత్రస్థాయి పోలీస్ అధికారులుగా రక్తదాన ఉద్యమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయ న్నారు. మీరు ఎస్సైలుగా వవిధి నిర్వహణలో మీ పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా స్వచ్ఛంద రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేస్తారని రక్తదాన ఉద్యమ ప్రారంభంలో అనంత పురం జిల్లాలోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంగా ఎస్సై తేజేశ్వరరావు మొట్టమొదటిసారిగా పోలీస్ స్టేషన్ పరిధజలో స్వచ్ఛంద రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మానవత పోలీస్ శాఖతో అనుభవాన్ని, గతంలో మమత అనే పేరుతో పని చేసే సందర్భంలో మమతకు నిర్వచనం ఇచ్చినది ఒక పోలీస్ కానిస్టేబుల్ అని మమత అంటే మనసున్న మనుషుల తపన అంటూ తన జ్ఞాపకాలని నూతన ఎస్ఐలతో పంచుకున్నారు. మరో వక్త మానవత కో కన్వీనర్ సలీమ్ మాలిక్, ప్రసంగి స్తూ.. సైన్స్ పెరిగే కొద్దీ మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని ప్రపంచంలో మానవులు ఒకవైపు అంతరిక్ష రహస్యాలను శోధిస్తుంటే మరోవైపు మూఢ నమ్మకాలతో తమ సొంత పిల్లలని క్షుత్ర పూజల పేరుతో బలి చేసి చంపిన మదనపల్లి సంఘటనను గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో ఖాకీ వేసుకున్న మీరు దేవుడు, మతం, మహాత్యాల పేరుతో మోసాలు చేస్తున్న మోసగాళ్లపై ఒక కన్ను వేసి ఉండాలని భవిష్యత్తులో మీ విధి నిర్వహణ క్షేత్రస్థాయిలో ఉంటుంది కాబట్టి క్షేత్రస్థాయి నుండే మూఢ నమ్మకాలను నిర్మూలించే విధంగా మీ వీధిలో భాగంగా చేసుకోవాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో 400 మంది 24వ బ్యాచ్‌కి సంబంధించిన ఎస్ఐలతోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు. ప్రసంగాల అనంతరం మహాత్యాల బండార కార్యక్రమాన్ని సోదాహరణలతో ట్రైనీ ఎస్ఐలకు వివరిస్తూ, వారితోనే చేయించారని సలీమ్ మాలిక్ తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పంటల పరిశీలన చేసినా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వ్యవసాయ పరిశోదన కేంద్రం రేకులకుంట,కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తలు తాడిపత్రి అగ్రికల్చర్ డివిజన్ పరిదిలో సోమవారం పెద్దపప్పూరు, తాడిపత్రి రూరల్ మండలం గ్రామాల్లో పత్తి,మొక్కజొన్న, వేరుశనగ, ఆముదం పంటలను పరిశీలించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన కార ణంగా వచ్చిన వర్షాల ప్రభావం పంటల పైన ఏవిదంగా ఉందని గమ నించారు.పత్తిలో కొన్నిచోట్ల పూతరాలడం మరికొన్నిచెట్ల కాయ కుళ్ళు గుర్తించడం జరిగింది.పత్తిలో ఒక ఎకరాకు 20 కెజీలు యూరియ, 10కె